నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 19, ఏప్రిల్ 2024
పేజీలు: 04



## ఫ్యూచర్‌లో బీఆర్ఎస్

# గల్లంతవడం ఖాయం..

### కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 18: రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ గల్లంతు కావడం ఖాయమని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన 200మంది, దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన 20మంది బిఆర్ఎస్ పార్టీకి రాజినామా చేసి ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై టిఆర్ఎస్ మిగతా 2లో..



## రైతు సమస్యలే ఎజెండాగా ప్రజల్లోకి..

### హైదరాబాద్‌లో కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



➤ వివరాలు 02లో..

## ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 18: హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ద్వారా పదహారేళ్ళ నిండిన యువతీ యువకులకు ఏప్రిల్ 15 నుండి మే 10వ తేదీ వరకు 26 రోజులపాటు ఎస్సీ ఎస్టీ బీసీ అన్ని వర్గాల టెన్త్ ఇంటర్ ఉత్తీర్ణత గల విద్యావంతులకు ఉచిత భోజన వసతి కల్పించి హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించామని వారు తెలిపారు ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 040-24015368, 91, 986661810, eehyd1962@gmail.Comకు సంప్రదించవచ్చని వారు కోరారు. ఈ శిక్షణలో పాల్గొన్నవారికి ఎలాంటి రుసుము లేకుండా సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.





# యదార్ధ సంఘటనల ఆధారంగా 'శర పంజరం'

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 18:

గ్రామీణ జీవన నేపథ్యంలోని యదార్ధ సంఘటనల ఆధారంగా 'శరపంజరం' చిత్రం రూపొందిందని, ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని చిత్ర కథానాయకుడు, దర్శకులు గట్టు నవీన్ కుమార్ కోరారు. గట్టు నవీన్ కుమార్ కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం శరపంజరం. లయ కథానాయిక. జబర్దస్త్ వెంకీ, జీవన్, రాజమౌళి , ఆనంద్ భారతి, వరంగల్ బాష , మేరుగు మల్లేశం, అలువాల సోమయ్య ప్రధాన పాత్రలు పోషించారు. టి. గణపతి రెడ్డి నిర్మాత. మల్లిక్ ఎం వీ కే స్వరాలు సమకూర్చారు. ఈ చిత్రం నేడు ( శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్ లో భాగంగా గురువారం డివిజన్ కేంద్రంలో చిత్ర బృందం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు నవీన్ మాట్లాడుతూ.. తెలంగాణలోని గంగిరెద్దుల వారి జీవనం, జోగిని వ్యవస్థల ఆధార భూతంగా చిత్రం రూపొందిందని, యదార్ధ సంఘటనలను ఆధారంగా చేసుకున్న చిత్రమని పేర్కొన్నారు. వాటిని తెరపైనే చూడాలని, నటీనటులు సాంకేతిక నిపుణులు మంచి పనితీరు కనబరిచారన్నారు. 90 శాతం సినిమాను తొర్రూరు పరిసర ప్రాంతాల్లోనే చిత్రీకరించామని, స్థానికుల నుంచి గొప్ప సహకారం అందిందని తెలిపారు. ఇది పూర్తిగా జీరో బడ్జెట్ చిత్రమని, ఈ సినిమాలో పేరు మోసిన నటులు ఎలాంటి పారితోషికం ఆశించకుండా పనిచేశారని, వారి సహకారం మరువలేనిదన్నారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ కు మంచి స్పందన వస్తుందని, జీరో బడ్జెట్ లో ఇంత నాణ్యమైన సినిమా ఎలా తీశారని అనేకమంది అడుగుతున్నారని తెలిపారు. డబ్బు ఖర్చు పెడితేనే రిచ్ నెస్ రాదని, అది మన ఆలోచనల్లో ఉండాలన్నారు. జీరో బడ్జెట్ తో, స్థానిక నటీనటులతో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని అందరూ థియేటర్లకు వెళ్లి చూసి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. నిర్మాత గణపతి రెడ్డి మాట్లాడుతూ.. దృఢ సంకల్పంతో నవీన్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించాడని, మంచి కథాంశాన్ని ఎంచుకొని సినిమాను తెరకెక్కించాడని తెలిపారు. నవీన్ కు తెలిసింది సినిమా ఒక్కటేనని, ఎంతో తపన ఉంటే తప్ప 'శరపంజరం' తరహా సినిమాలు వస్తాయన్నారు. నవీన్ వైవిధ్యమైన లఘు చిత్రాలను రూపొందించాడని, శరపంజరం వంటి వైవిధ్యమైన కథతో నా ముందుకు వస్తే సహకారం అందించానన్నారు. ప్రతి ఒక్కరూ ఆస్వాదించేలా మంచి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నామని, ఈ చిత్రం విజయం సాధిస్తుందనే విశ్వాసం ఉందన్నారు. జీరో బడ్జెట్, తక్కువ బడ్జెట్ తో రూపొందే సినిమాలను ఆదరించాలని, జీరో బడ్జెట్ లో శరపంజరం సినిమా నిర్మించి రిచ్ గా చూపించారన్నారు. ఇలాంటి చిత్రాలు విజయవంతం అయితే పాత కొత్త సినీ ఇండస్ట్రీ బాగుంటుందని, సినిమాను నమ్ముకున్న వారికి ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ చిత్రం అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. జబర్దస్త్ వెంకీ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే తొలి జీరో బడ్జెట్ చిత్రం శరపంజరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ లయ, నటులు మేరుగు మల్లేశం గౌడ్, అలువాల సోమయ్య, కెమెరామెన్ మస్తాన్ సిరిపాటి, మ్యాజిక్ కళ్యాణ్ , సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్‌లో బీఆర్ఎస్ గల్లంతవడం ఖాయం

(మొదటిపేజీ తరువాయి..)

నుండి కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా గల్లంత కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త లేకుండా అందరూ కలిసి పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. త్వరలో జరిగే ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, రాయపర్తి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, దేవర్రుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, జిల్లా నాయకులు ధర్మారెడ్డి, స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంశీ, అశోక్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సమస్యలే ఎజెండగా ప్రజల్లోకి..



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి ం మాగి ముఖేష్, ఖమ్మం ఏప్రిల్ 18:

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కీలక సమీక్ష నిర్వహించారు. ఎంపీ అభ్యర్థులతో పాటు పార్టీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్లు, పార్టీ కార్యవర్గ సభ్యులు, ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా అభ్యర్థులతో పాటు ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు కేసీఆర్ బీఫామ్ అందజేశారు. ఎన్నికల్లో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు, అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా బస్సు యాత్ర రూట్‌మ్యాప్‌పైన, పార్లమెంట్ ఎన్నికల ప్రచార సరళిపై, వారితో విస్తృతంగా చర్చించారు. సరికొత్త పందా లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు నామ తెలిపారు. రైతు సమస్యలు అజెండాగా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని తెలిపారు. ఉదయం పూట పొలం బాట పట్టి ఎండిన పంట పొలాలను పరిశీలించిన తర్వాత రోడ్డు షోలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. పలు చోట్ల భారీ బహిరంగ సభలకుకూడా ప్లాన్ చేసినట్లు నామ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఖర్చు కోసం అభ్యర్థులకు నియమావళి ప్రకారం రూ.95 లక్షల చెక్కులను అందజేశారు. ఇంకా ఈ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కు చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, ఖమ్మం జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ డీసీసీబీ అధ్యక్షులు కూరాకుల నాగభూషణంజిల్లాకు చెందిన మాజీ శాసన సభ్యులు, పార్టీ నాయకులు ఆర్జేసీ కృష్ణ, బొమ్మెర రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు ఉమాకాంత ద్రుపాటీ

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 18:

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో 16- మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని అభ్యర్థుల, ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు ఉమాకాంత ద్రుపాటీ జిల్లాకు చేరుకున్నారు. గురువారం పట్టణంలోని ఆర్.అండ్ బి అతిథి గృహంలో జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, లతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు ఉమాకాంత ద్రుపాటీ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు.



# ముత్తారంలో రాములోరి సన్నిధిలో ఎస్సీ, బీసీ సామాజికవర్గాలకు అవమానం

- ఇంత జరుగుతున్నా.. దేవాదాయ శాఖ మాత్రం చోద్యంచూస్తుంది

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మాగి ముఖేష్,ముదిగొండ ఏప్రిల్ 18:

జనాభా దామాషా ప్రకారం ముదిగొండ మండలం ముత్తారం గ్రామంలో అత్యధికంగా బీసీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అత్యధికంగా ఉన్నప్పటికీ ఒక్క శాతం కూడా లేని వర్గ ప్రజలను రాములోరి కళ్యాణ మండపం వేదికపై తీసుకొచ్చి మీద కూర్చోబెట్టటం ఎంతవరకు న్యాయంగా ఉందని చెప్పాలని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్నా దేవాదాయ శాఖ మాత్రం చోద్యంచూస్తుంది. గుడి ప్రాంగణంలో అన్ని రకాల పనులకు ఎస్సీ బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలే కావాలి. కానీ వేదికలపై మాత్రం ఈ వర్గాలకు స్థానం లేదు. ఇంత జరుగుతున్నా ఎస్సీ బీసీ సోదరులు ప్రశ్నించడానికి మాత్రం దూరంగా ఉన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని ఒక మహాకవి శ్రీశ్రీ అన్నారు. అవమాన అసమానతలపై ఎస్సీ బీసీ సోదరులు ఉక్కు పిడికిళ్ళు బిగించడం తప్పదు. గ్రామంలో అన్ని విషయాలలో మా వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రశ్నిస్తూ హెచ్చరిస్తున్నారు. హోదా పెద్దదైనా కులం దగ్గర మాత్రం చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా వర్గ నాయకులకు అవమానం జరిగిందని అనుచరులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అగ్రకులాల వారిని ఒకలా బీసీ ఎస్సీ సామాజిక వర్గాల ప్రజలు ను మరోలా సంబోధించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.



# సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం: కోట నీలిమ







బిజెపి ఎమ్మెల్యేలకు ఓటు వేస్తే హిందూ మనుగడకే ప్రమాదం: దానం నాగేందర్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** బిజెపి మత ప్రచారం చేస్తూ దేవుళ్ళ పేరు చెప్పి కులాల పేరు చెప్పి ప్రభుత్వాలను కూల్చే ధోరణి చేస్తుందని, అలాంటి కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుపడేలా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొంది, కేంద్ర ప్రభుత్వ పతనం అయ్యే సంకేతాలు ఇవ్వాలని, పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని పాటిగడ్డలో జరిగిన బూతు స్థాయి కార్యకర్తల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎలక్షన్లు అయినాక కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని, బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ప్రచారం చేస్తున్నాయని అలాంటిది జరిగితే సీఎం రేవంత్ రెడ్డి చూస్తూ ఊరుకోరని దానికి దీటుగా సమాధానం ఇస్తారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం పతనానికి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీకి, బహుమతిగా ఇవ్వాలని ఆయన కోరారు .సంక్షేమ పథకాలు అమలు జరిగెల గ్యారంటీ పథకాల అమలు జరిగేలా ప్రజలు ఆశీర్వదిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సనత్ నగర్ ఇన్చార్జి తోట నీలిమ మాట్లాడుతూ... నియోజకవర్గంలో క్రమక్రమంగా పార్టీ బలోపేతంగా మారిందని పార్లమెంట్ ఎలక్షన్ లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రచారం చేసి అభ్యర్థి దానం నాగేందర్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఫిరోజ్ ఖాన్, పిజెఆర్ విజయ రెడ్డి, మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తొలగించేందుకు కృషి చేస్తానని పార్టీ నాయకులంతా ఐకమత్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మల్కాజ్గిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం





చేతి గుర్తుకు ఓటు వేద్దాం మల్కాజ్గిరి అభివృద్ధి చేసుకుందాం

నాచారం కాంగ్రెస్ పార్టీ ఆరవ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్

**నేటి ఫోకస్ న్యూస్ ,నాచారం:** కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా నాచారం ఆరవ డివిజన్ లో ఎరుకల బస్తీ, రామ్ రెడ్డి నగర్, నాచారం ఓల్డ్ విలేజ్, లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో భాగంగా పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి తెలియజేస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల కరెంటు ఉచితం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయలు, మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినటువంటి ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది సీఎం రేవంత్ రెడ్డి దేనని ప్రజలకు వివరిస్తూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి చేతి గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు అదేవిధంగా ఓటర్లందరినీ ఓట్లు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రఘుపతి రెడ్డి, బండారి రఘు కృష్ణారెడ్డి, రామిరెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ ,కృష్ణ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇంటింట ప్రచారంలో దూసుకుపోతున్న శ్రీ గణేష్





గెలిచిన వెంటనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం: శ్రీ గణేష్

ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి: శ్రీ గణేష్.

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 150 మొండా మార్కెట్ డివిజన్ రిజిమెంటల్ బజార్ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని నివాసాలు, లాడ్జీలు ఉండటంతో మౌనిక సదుపాయాలు సక్రమంగా లేకపోవడంతో, స్థానికులు ఇబ్బంది పడుతున్నారని, తాను గెలుపొందిన వెంటనే ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రెజిమెంటల్ బజార్ లో ఆయన ప్రచారం చేస్తూ ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యను పట్టించుకోలేదని కార్పొరేటర్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అయినప్పటికీ డ్రైనేజీ సమస్య తీర్చలేదని ఆయన ఆరోపించారు. తను గెలిచిన వెంటనే సమస్య పరిష్కరిస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.బి దేవేందర్, నగర ఉపాధ్యక్షులు గౌరీ శంకర్, నందికంటి రవి, బద్రీనాథ్ యాదవ్, బల్వంత్ రెడ్డి, నాగేష్ యాదవ్, బాబురావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు దశాబ్దాలుగా విద్యా సేవలో తనదైన శైలిలో ఓ..విశిష్ఠ సేవా ప్రస్థానం!



హితవరి, సామాజిక స్పృహ, ని ం ం త ం జ్ఞానాభిలాషి, నిరంతర పఠనాశీలి, ఆదర్శ ఉపాధ్యాయులు, శ్రీమాన్ పరవస్తు రఘువీర్ నిజాం నిరంకుశత్వానికి, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సామాన్య ప్రజలకు వెన్నుదన్నుగా ఉండి సాయుధ తిరుగుబాటుకు నిలయమైన దేవరుప్పుల గ్రామంలో, పరవస్తు నరసింహస్వామి-పుష్పమాల ఆదర్శ దంపతులకు తేది: 17-5-1963న జన్మించిన శ్రీమాన్ పరవస్తు రఘువీర్ తన ప్రాథమిక విద్యను తన స్వస్థలం అనగా దేవరుప్పులలోనే పూర్తి చేసుకొని,పదవ తరగతి పెద్దముప్పారంలోనూ, ఇంటర్ విద్య, హన్మకొండలోనూ,టిటిసి శిక్షణ హైదరాబాదులోనూ,పూర్తి చేసి బోధనాభిలాషతో బి.ఏబీబి.ఎడ్ కోర్సులు కూడా ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా పూర్తి చేసారు. వీరు తేది:4 -1- 1984లో వారి సొంత మండలమైన దేవరుప్పులలోని చౌడూరు గ్రామంలో ఎస్జీటీగా ఆ ఊరి ప్రాథమిక పాఠశాలలో నియమితులైనారు. అక్కడ రెండేళ్ల సేవాకాలం పూర్తి చేసిన తర్వాత తేది:4-10-1986లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా, కొడకండ్ల మండలంలోని ప్రాథమిక పాఠశాల మైదం చెరువు తండాకు వెళ్లారు. తేది:30-8-1991లో దేవరుప్పుల మండలంలోని మన్ పాహెడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేసినారు. తేది:21-3-1995 నుండి 26-11- 2005 వరకు దాదాపు 10 సంవత్సరాల కాలంపాటు కాకతీయ అక్షరదీపిక మండల లిట్రసీ ఆర్గనైజర్ గా వయోజనుల విద్యాభివృద్ధికి కారకులైనారు. తేది:26-11-2005 లో దేవరుప్పుల మండలంలోని పడమటితండ ప్రాథమిక పాఠశాల ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎంగా పదోన్నతి పొంది దాదాపు 6 సంవత్సరములు అక్కడ ప్రధానోపాధ్యాయునిగా సేవలన%శీ%దించారు.తేది:12-6-2011న జనగామ మండలంలోని పెద్దరామంచర్ల ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయునిగా బదిలీ ఐనారు. 2013 వరకు అక్కడ సేవల%శీ%ది%శీ%చారు.తేది:14-5-2013 మండల ప్రాథమిక పాఠశాల బచ్చన్నపేటకు ప్రధానోపాధ్యాయునిగా బదిలీ జరిగి ఇప్పటి వరకు దాదాపు 11 సంవత్సరాలుగా విద్యార్థులకు ఎనలేని సేవల%శీ%దించి, తోటి ఉపాధ్యాయ బృందానికి తలలో నాలుకలా ఉంటూ వారికి కావలసిన సదుపాయాలను కలుగజేస్తూ,విద్యాభివృద్ధికి తోడ్పడ్డారు.విధి నిర్వహణలో చూపించిన క్రమశిక్షణకు, మమేకమైన విద్యాబోధనకు సంతసించిన మండల పరిషత్- బచన్నపేటవారు 2018 సంవత్సరంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు ప్రకటించి సత్కరించినారు. ఆదర్శ కుటుంబ నిర్వహణలో భాగంగా వీరి శ్రీమతి ప్రసూనా కుమారిని తేది: 21-05-1989 సంవత్సరంలో వివాహము చేసుకొన్నారు.వారు ప్రస్తుతము బి.ఎస్సీ బీబి.ఎడ్. విద్యార్హతలతో రాజాపేట మండలంలో నమిలెలో స్కూల్ అసిస్టెంట్ గా సేవల%శీ%దిస్తున్నారు. వీరి ఆదర్శదాంపత్యానికి, విధ్వత్తుకు చిహ్నంగానే కుమారుడు చిరంజీవి రాజా విశ్వక్సేన్ (%దీ.ఎవష్ట్ర%.,శృతిల వివాహము తేది: 11-12-2022న మరియు కుమార్తె విశ్వామిక అమూల్య( %వీ.ఎవష్ట్ర%) అల్లుడు విక్రమ్ ల వివాహము తేది: 24-11-2019 రోజున జరిగినది. వీరి చెల్లెలు రజిత మరియు బావ తిరునగరి దామోదర్ స్వామి వీరిరువురూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సేవల%శీ%దిస్తున్నారు. అలాగే వీరి అన్నయ్య పరవస్తు రవీందర్ వెలుగు సంస్థలో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయినారు. మానవీయత, మహొన్నత్వ%శీ%, కరుణ,నిబిడీకృతమైనవీరి మనస్సు ధీనజన సేవా కార్యక్రమాల వైపు పురిగొల్పేలా చేశాయి.

**సామాజిక సేవా కార్యక్రమాలు:**

2004లో దేవరుప్పుల మండలంలోని అన్ని గ్రామాలలో 42 బోర్లు స్వంత ఖర్చుతో వేయించి ప్రజల దాహార్తిని తీర్చడం నిజంగా అద్భుతమైన ఓ.. మానవ సేవా కార్యక్రమ%శీ%గా అభివర్ణించవచ్చు.అదేవిధంగా వారి స్వగ్రామమైన దేవరుప్పులలో వారి తల్లిద%శీ%డ్రులైన నరసింహస్వామి-పుష్పమాల గారల పేర ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ కు నూతన భవనాన్ని నిర్మించి గ్రామానికి అంకితమివ్వడం నిజంగా హర్షణీయం. పేద విద్యార్థులకు కూడా ఇతోధిక ఆర్థిక సహాయము చేయడం నిజంగా కొనియాడదగిన ఓ..ప్రశంస. ఇలాగే వీరి శేష జీవిత%శీ%లో పదవీ విరమణ అనంతరం కూడా సామాజిక సేవల అత్యుత్తమైన సేవలందించి ఉత్తమ పౌరునిగా బాధ్యతలు నిర్వహించగలరని ఆశిద్దాం! వీరు తేది:31- 5 -2024న పదవీవిరమణ పొందనున్నారు.

# కాంగ్రెస్ బిజెపి పార్టీలను ప్రజలు ఎవ్వరు నమ్మవద్దు

**టి.ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండో వార్డులో ఎన్నికల ప్రచారం**

**అమలు కానీ హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారు: నివేదిత**





**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** కాంగ్రెస్ బిజెపి రెండు ఒకటేనని, ఆ పార్టీలను ఎవరు నమ్మే పరిస్థితి లేదని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న అన్నారు. గురువారం నాడు వార్డు2 పరిధిలో బీఆర్ఎస్ ప్రచారానికి అద్వితీయ స్పందన లభించింది. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ.ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటా చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు జనం బ్రహ్మరథం పట్టారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ.ఎన్ శ్రీనివాస్ తో కలిసి నివేదిత ఎన్నికల ప్రచారాన్ని ముంబరంగా చేపట్టారు. అన్నానగర్, అర్జున్ నగర్, ఇందిరమ్మ నగర్ లో చేపట్టిన ప్రచారానికి జనం పెద్ద ఎత్తున తరలివచ్చి సంపూర్ణ మద్దతు పలికారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో గులాబీజెండాను గెలిపించుకుంటామని ప్రజలు తెలిపారు. ఈ ప్రచారంలో సీనియర్ నాయకులు ఆకుల హరి, స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు కుమార్, ఇతర సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, సాయన్న అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికలపై రగడ



**బిఆర్ఎస్ నాయకులను చేర్చుకోవద్దని కాంగ్రెస్ నేత ఆత్మహత్యాయత్నం**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** కాంగ్రెస్ లో చేరికలపై రగడ చోటు చేసుకుంటోంది. గోపాల్ పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన కొందరు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మెగా రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మంతనాలు జరిపారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన గణేష్ గౌడ్ గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. గణేష్ గౌడ్ చిన్నారెడ్డి వర్గం నాయకుడిగా కొనసాగుతూ ఎమ్మెల్యేకు అంటి ముట్టనట్టుగా ఉంటున్నాడు. ఈ మేరకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరిని చేర్చుకోవాలని అధిష్టాన సూచనల మేరకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి చేరికల పర్వాన్ని గత కొంతకాలంగా కొనసాగిస్తూ వస్తున్నారు. చిన్నారెడ్డి చేపడుతున్న చేరికల పర్వాన్ని చాలామంది ఎప్పటికీ వ్యతిరేకిస్తూ వస్తున్నప్పటికీ చేరికలు మాత్రం ఆగడం లేదు. ఇదే సందర్భంలో తాడిపర్తికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మెగా రెడ్డి సమక్షంలో చేరేందుకు సన్నద్ధం కావడంతో ఆ చేరికలను అడ్డుకునేందుకు గణేష్ గౌడ్ కొంతమంది అనుచరులతో కలిసి గురువారం ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి వారిని చేర్చుకోవద్దని సూచించారు. చేరికల పర్వాన్ని మొదట మీ అధినేత చిన్నారెడ్డి తెరలేపారని ఎమ్మెల్యే బదులు ఇవ్వడంతో గణేష్ గౌడ్ ఆవేశానికి గురై వెంట తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై చల్లుకొని అంటించమని ఎమ్మెల్యే మెగా రెడ్డికి అగ్గిపెట్టె అందివ్వబోయాడు. ఈ హఠాత్పరిణామంతో ఎమ్మెల్యే మెగా రెడ్డికి ఏమి చేయాలో తెలియక మిన్నకుండిపోయారు. అంతలోనే కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురై హహకారాలు చేస్తూ ఒకరినొకరు తోసుకున్నారు. దీంతో వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి అందరిని చదరగొట్టి గణేష్ గౌడ్ వర్గీయులను పోలీసు స్టేషన్కు తరలించారు.

# ఆగం కాకండి నాకు ఒక్క అవకాశం ఇవ్వండి





**మల్కాజ్గిరి ని అభివృద్ధి చేసి చూపిస్తా**

**మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి**

**కారు గుర్తుకు ఓటేద్దాం మల్కాజ్గిరి అభివృద్ధి చేసుకుందాం**

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**నేటి ఫోకస్ న్యూస్,ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎన్నికల ఇన్చార్జి జహంగీర్ పాషా ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి లో గులాబీ జెండా ఎగరవేస్తామని రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు ప్రతి కార్యకర్త ఒక సైనికుడి లాగా పనిచేసి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన అన్నారు అనంతరం మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి ప్రజలారా ఆలోచించండి ఆగం కాకండి నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి మల్కాజ్గిరిని అభివృద్ధి చేసి చూపిస్తా మీ అందరికీ అందుబాటులో ఉంటా బండారి లక్ష్మారెడ్డిని కార్యకర్తలు అందరూ కష్టపడి గెలిపించారు నన్ను కూడా ఆదరించి గెలిపించవలసిందిగా రామంతపూర్ డివిజన్ ప్రజలను కోరారు అదేవిధంగా గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన వ్యక్తి కెసిఆర్ కాబట్టి రామంతాపూర్ ప్రజలు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు ఎండి ముస్తాక్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి, సంపత్ రావు ,శ్రీకాంత్ గౌడ్, జానకి ,జంగయ్య ,సంధ్య, లక్ష్మి మహిళా అధ్యక్షురాలు స్వప్న, ఉద్యమకారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు







# ముచ్చటగా మూడోసారి మోదీ ప్రదాని కావడం ఖాయం

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఎన్ని గిమ్మిక్కులు, కుట్రలు చేసిన బీజేపీ గెలుపును ఆపలేరు
- ఎంపీ పోతుగంటి రాములు, బీజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ లు వెల్లడి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 18:**

ముచ్చటగా మూడవ సారి దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ కావడం ఖాయమని ఈ గెలుపును ఎవరు ఆపలేరని బీజేపీ ఎంపీ రాములు, నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాదులు అన్నారు. గద్వాల, అలంపూర్, వనపర్తి తాలూకాల బీజేపీ బూత్ ఏంజెంట్లు, ముఖ్య నాయకుల సమావేశం గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. నాగర్ కర్నూల్ ఓటర్లు అందరు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. తెలంగాణలో తాము 12 పార్లమెంట్ స్థానాలను గెలవబోతున్నట్లు వ్యక్తం చేస్తూ చెప్పారు. నాగర్కర్నూల్ లో బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని బీజేపీ నేతలు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. చిన్న వయసులో భరత్ ప్రసాద్ ను ప్రధాని మోదీ ఆశీర్వది%శీ%చి ఎంపీ సీటు ఇచ్చారని సృష్టించేశారు. 2 లక్షల మెజారిటీతో మన ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకు వెళ్తున్న యువ నాయకుడు భరత్ ప్రసాద్ ను ప్రతి ఒక్కరు ఆదరిస్తూ గెలుపు కోసం ఆయన బాటలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతున్న యువ నాయకుడు భరత్ ప్రసాద్ పై ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ ముందుకు వెళ్తున్నారు. ఎక్కడ చూసినా బిజెపి పార్టీకి మంచి ఆదరణ కనిపించడంతో ప్రజల్లో నూతన ఉత్తేజాన్ని నింపేందుకు భరత ప్రసాదు ఎన్నికల స్పీడును పెంచి ముందుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రమణారెడ్డి, తెలంగాణ బిజెపి ఎన్నికల ఇన్చార్జి అబయి పాటిల్, బీజేపీ నాయకులు రామచంద్రా రెడ్డి, అశోక్ రెడ్డి, అప్సర్ పాషా, అయ్యప్ప రెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, జక్కా రఘునందన్ రెడ్డి, రామాంజినేయులు, జయశ్రీ, కృష్ణ వేణి, పాండు, పద్మావతి పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చకిలం హారిక పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ మధిర ఏప్రిల్ 18:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో సిద్దిపేట వాస్తవ్యులు చకిలం శ్రీనివాస్ ప్రసన్న కుమార్తె చకిలం హారిక పుట్టినరోజు సందర్భంగా గురువారం వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన హారిక కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు హారిక కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మధిర రెస్క్యూ టీం. ఆదరణ సేవ ఫౌండేషన్ 9963115303 నిస్సి.









## వేం నరేందర్ రెడ్డి తీరుపై ఈసీకీ బీఆర్ఎస్ ఫిర్యాదు

**మహబూబాబాద్, (నేటి ఫోకస్న్యూస్)-ఏప్రిల్ 18:**

కేబినెట్ హెూదాతో సీఎం సలహాదారుగా ఉండి ప్రభుత్వ ఖజానా నుంచి జీతభత్యాలు పొందుతున్న వేం నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌లో పాల్గొనడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీఆరెస్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న మహబూబాబాద్ జనజాతర సభకు సంబంధించిన ప్రెస్ మీట్‌లో పాల్గొన్నారని, ఇది ముమ్మాటికి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని బీఆర్ఎస్ పేర్కొంది. సలహాదారులకు కూడా ఎన్నికల నియమావళి వర్తిస్తుందని ఎన్నికల కమిషన్ ఇప్పటికే స్పష్టం చేసి ఉందని, నిబంధనలను బేఖాతరు చేసిన వేం నరేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ తన ఫిర్యాదులో కోరింది.








## సివిల్స్ టాపర్ అనన్య రెడ్డిని సన్మానించిన చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-ఏప్రిల్ 18:** సివిల్స్ ఫలితాలలో అత్యు త్తమ ప్రతిభ కనబరిచి దేశంలోనే మూడవ ర్యాంకు సాధించిన అనన్య రెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఘనంగా సన్మానించా రు. అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన దోనూరు సురేష్ రెడ్డి మం జుల దంపతుల కూతురు మొదటి ప్రయత్నంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించడంతో గురువారం ఆమె ఇంటికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.









# అడవి నుండి వెళ్లే పునరావాసం కల్పిస్తాం

- పునరావాసం కోసం శరవేగంగా దరఖాస్తుల సేకరణ
- వటవర్లపల్లిలో 585 మంది దరఖాస్తుల కోసం ముందుకు వచ్చిన గ్రామస్తులు
- ఆర్ అండ్ బి, ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సర్వే..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 18:**

అడవి నుండి బయటకి వెళ్లే వారికోసం ప్రత్యేక ప్యాకేజీతో ప్రతి ఒక్కరికి పునరావాసం కల్పిస్తామని ఆర్ఎన్బి, ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో గురువారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం వటవలపల్లి గ్రామంలో శరవేగంగా సర్వే నిర్వహించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న వారిని వేరేచోట నివాసం కల్పించి వారికి ప్యాకేజీ ద్వారా ప్రతి ఒక్కరికి పునరావసం కల్పించేందుకు ప్రత్యేక సర్వే చేపడుతున్నారు. గ్రామం విడిచి వెళ్లే వారికోసం ముందుగా సంబంధిత అధికారులు సర్వే చేపడుతున్నారు. నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం బాచారం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఎన్టిసీఏ పథకం లో గ్రామం విడిచి వెళ్లేందుకు ముందుకు వచ్చిన వారికి ముందస్తుగా దరఖాస్తుల సేకరణ కొనసాగిస్తున్నారు. మొదటిరోజు చేపట్టిన సర్వేలో 30 ఇండ్లు సర్వే నిర్వహించడం జరిగింది. ఇప్పటివరకు వటవల్లపల్లి గ్రామం నుండి 585 మంది దరఖాస్తులు చేసుకున్నారని అధికారులు తెలిపారు. ఎవరి ఒత్తిళ్లు లేకుండా గ్రామం విడిచి బయటకి వెళ్లే వారికోసం ఈ సర్వే కొనసాగిస్తున్నామని ఆర్ అండ్ బి శాఖ లక్ష్మీపతి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ముత్యాలు తెలిపారు. గ్రామంలో ఎవరు బలవంతపు వత్తులు లేకుండా ప్రశాంతంగా సర్వే కొనసాగిస్తున్నమన్నరు. ఈ కార్యక్రమంలో లొకేషన్ కమిటీ సభ్యులు చారకొండ బాలకృష్ణ, మక్సుదు, జానకి రాములు, శ్యాంసుందర్, జగదీష్, బాలస్వామి, జగన్మోహన్ లతోపాటు మరి కొంతమంది గ్రామస్తులు ఉన్నారు.

## గురువే సమాజానికి నిజమైన మార్గదర్శకుడు

- పదవీ విరమణ సమావేశంలో మండల విద్యాధికారి జయశంకర్

**పెద్దమందడి, (నేటి ఫోకస్‌న్యూస్) :**

గురువే సమాజానికి గొప్ప మార్గదర్శకుడని ఎంఈఓ జయశంకర్ అన్నారు. గురువారం మనిగిళ్ళలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు సురేంద్రనాథ్ పదవీ విరమణ మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. 26 సంవత్సరాల పాటు గణిత ఉపాధ్యాయునిగా సురేంద్రనాథ్ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చి మార్గదర్శిల నిలిచారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్ సూచించారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసిపోయి పాఠం చెప్పడం వలన సత్ఫలితాలు వస్తాయని దాన్నే తాను ఆచరించానని పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు సురేంద్రనాథ్ తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన సురేంద్రనాథ్ అన్నయ్య గోపాల్ మాట్లాడుతూ రామలక్ష్మణుల వలె తాము కలిసి ఉండడం తమ అదృష్టమని, కుటుంబ బాంధవ్యాలకు అందరూ విలువ ఇస్తే సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. తమ ఆటపాటల ద్వారా గురుభక్తిని చాటారు. పదవి విరమణ కేవలం ఉద్యోగానికి మాత్రమేనని సురేంద్రనాథ్ లాంటి వ్యక్తులు నిత్యం సమాజంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల ఎంఈఓ జయశంకర్ గారు, బలిజపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మంజులత, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మహానంది, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రవి కుమార్ రెడ్డి ,శివయ్య, శ్రీనివాస గౌడ్, రణదీవ్, జగదీష్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు గౌడ్, విష్ణువర్ధన్, నాగేశ్వరమ్మ, చంద్రకళ, విజయ్ కుమార్ ,శ్రీరాములు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, సురేంద్రనాథ్ కుటుంబ సభ్యులు రమాదేవి, శ్రీధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.



## సుప్రసిద్ధ కవి సాహితి విమర్శకులు బిక్కీ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన కవి నాల్లం శ్రీనివాస్..

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 18:**

మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన కవి, మహానగరంలో న్యూస్ రిపోర్టర్ నాల్లం శ్రీనివాస్ సుప్రసిద్ధ కవి సాహితీ విమర్శకులు కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణను హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంగ్లీష్ భాష వ్యామోహంలో పడి తెలుగు భాషను కనుమరుగు చేస్తున్న పాలకుల తీరుపై భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యాచరణపై వారితో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కవి నాల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ అక్షరాల్ని అమ్ముకొని గొప్పవాళ్ళుగా చలామణి అవుతున్న ఈ రోజుల్లో అక్షరాల్ని నమ్ముకుని కవితాక్షరం కోసమే జీవిస్తూ యువ కవుల కోసం నిరంతరం కృషి చేస్తూ సాహిత్య సేద్యం చేస్తూ ప్రతిభవంతులను వెలుగులోకి తెస్తున్న నిస్వార్ధ సాహితి సేవ కుడు, బిక్కి కృష్ణ అని కొనియాడారు. అంతేకాకుండా వారు వ్రాసిన కథ, గజల్స్, గేయ రచన, సమీక్ష, పరిశోధన, తదితర ఎన్నో ప్రక్రియలలో తెలుగు సాహిత్యం పై తనదైన ముద్రను వేసిన వారి అనితర సాధ్యమైన కృషిని అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కళారత్న (హంస) అవార్డుతో సత్కరించడం సాహితీ ప్రియులకు అరుదైన గౌరవం అని చెప్ప వచ్చన్నారు. ఇంతటి కళా కోవిదులను కలవడం చాలా సంతోషంగా ఉందని నాల్లం శ్రీని వాస్ తన అభిప్రా యాన్ని వ్యక్తం చేశారు.

